www.prajasakti.com
ప్రజాశక్తి
గురువారం 22 జూన్ 2023



భూసార పరీక్షలపై అవగాహన

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

అధిక దిగుబడుల సాధనలో భూసార పరీక్షలు కీలకమని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సుధాకర్ రాజు తెలిపారు. బుధవారం మండలంలోని ఇస్కపాలెం రైతు భరోసా కేంద్రం పరిధిలో పరిధిలో భూసార పరీక్షలపై విఏఏలకు అవగాహన కల్పించారు. మండల వ్యవసాయాధికారి వివి శిరీష రాణి పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో సుధాకర్ రాజు, వ్యవసాయ సహాయ సంచాలకులు నర్సోజీ రావులు పాల్గొన్నారు. మండల వ్యవసాయ అధికారి శిరీష, ఎంబెటి ప్రభావతి వ్యవసాయ క్షేత్రంలో భూసార పరీక్షలు నిర్వహించారు. పిఎం కిసాన్, ఈకెవైసిలపై రైతులకు అవగాహన కల్పించారు.

అవగాహన కల్పిస్తున్న అధికారులు

అధిక ఫీజులు వసూలు చేసే

కార్పొరేట్ స్కూళ్లపై చర్యలు తీసుకోవాలి

ఎస్ఎఫ్ఐ డిమాండ్

ప్రజాశక్తి-నెల్లూరు

ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి పుస్తకాలు, యూనిఫామ్ పేరుతో అధిక ఫీజులు వసూలు చేస్తున్న కెకెఆర్ గౌతమ్ స్కూల్ యాజమాన్యంపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఎస్ఎఫ్ఐ నాయకులు డిమాండ్ చేశారు. విద్యా సంవత్సర ప్రారంభమైన వెంటనే ప్రయివేట్, కార్పొరేట్ విద్యా సంస్థల్లో పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్, పేరుతో , అధికమొత్తం ఫీజులు వసూలు చేయడాన్ని వ్యతిరేకిస్తూ ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కెకెఆర్ గౌతమ్ స్కూల్ వద్ద ఆందోళన చేపట్టారు. సమాచారం తెలుసుకున్న జిల్లా విద్యాశాఖ అధికారులు పాఠశాలకు హుటాహుటిన చేరుకున్నారు. ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులనుద్దేశించి డిప్యూటీ డిఒ, ఎంఇఒ మాట్లాడుతూ వారం రోజుల్లో అన్ని ప్రయివేటు కార్పొరేట్ విద్యా సంస్థలపై నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న యాజమాన్యాలపై చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అనంతరం ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి పి శ్రీనివాసులు మాట్లాడుతూ గతంలో కార్పొరేట్ స్కూల్స్ యాజమాన్యం ఎల్‌కెజి, యుకెజీ పుస్తకాలు తమ వద్దనే కొనుగోలు చేయాలని, విద్యార్థులకు యూనిఫాం సైతం తమ వద్దనే కొనుగోలు చేయాలని షరతులు విధిం చారన్నారు. పుస్తకాల ధరలు ఏకంగా రూ.3 వేల నుంచి రూ.9 వేల వరకు రూరల్ ప్రాంతంలోని కార్పోరేట్ విద్యాసంస్థలు విక్రయించారన్నారు. ప్రభుత్వం నుంచి అనుమతులు లేకుండా నడుస్తున్న ప్రయివేట్ పాఠశాలలను సీజ్ చేయాలన్నారు. రవాణా శాఖ పిట్‌నెస్ సర్టిఫికేట్ లేకుండా నగరంలో కొన్ని పాఠశాలలకు చెందిన వాహనాలు తిరుగు తున్నాయని వాటిని సీజ్ చేయాలని డిమాండ్ చేశారు. ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి కిరణ్, సంతోష్ ,నరేంద్ర ,కమిటీ సభ్యులు ,సుకుమార్ హర్ష పవన్ సోను ఆరిఫ్ ఉన్నారు.

నాయకులకు సర్దిచెబుతున్న విద్యాశాఖాధికారి

నిందితుల వివరాలు వెల్లడిస్తున్న డిఎస్‌పి

నలుగురు నిందితులు అరెస్టు

ప్రజాశక్తి -పొదలకూరు :అనుమతుల్లేని నాటు తుపాకితో మూగ జీవాలను వధిస్తున్న ముఠా సభ్యులను బుధవారం పొదలకూరు పోలీసులు అరెస్టు చేశారు. ఈ మేరకు నెల్లూరు గ్రామీణ డిఎస్‌ఫి వీరాంజనేయ రెడ్డి పొదలకూరు సర్కిల్ పోలీస్ కార్యాలయంలో విలేకర్ల సమావేశం నిర్వహించి వివరాలు వెల్లడించారు. మండలంలోని చాటగొట్ల గ్రామానికి చెందిన కడివేటి భాస్కర్, నల్లబాలెం సురేంద్ర, నల్లబాలెం కిషోర్, నల్లబాలెం వెంకట రమణయ్య, నాగరాజు, వేణు ముఠాగా ఏర్పాడ్డారు.నాటు తుపాకీతో ఆవులను చంపి మాంసాన్ని విక్రస్తుం డేవారు. ఈ నేపథ్యంలో మంగళవారం మరుపూరు గ్రామానికి చెందిన పెంచల మ్మ ఆవు చోరీకు గురైంది. దీంతో ఆమె స్థానిక పోలీస్టేషన్‌లో ఫిర్యాదు చేయగా విచారణ చేపట్టిన పోలీసులు నిందితులను అరెస్ట్ చేసినట్లు డిఎస్‌పి తెలిపారు. వీరిలో నాగరాజు, వేణు పరారీలో ఉండగా, మిగిలిన వారిని అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. విలేకర్ల సమావేశంలో సిఐ సంగమేశ్వర రావు, ఎస్ఐ కరిముల్లా సిబ్బంది సుబ్బారావు, రసూల్, శ్రీను, రమేష్ ఉన్నారు.

ఆందోళన చేస్తున్న మున్సిపల్ కార్మికులు

మున్సిపల్ కార్మికులను

రెగ్యులర్ చేయాల్సిందే..

ప్రజాశక్తి-నెల్లూరు

నగర కార్పోరేషన్‌లో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులందరినీ పర్మినెంట్ చేసేవరకు పోరాటం చేస్తామని సిపిఎం నగర కార్యదర్శి కత్తి శ్రీనివాసులు పేర్కొన్నారు. బుధవారం మున్సిపల్ కార్మికులను ఫర్మినెంట్ చేయాలని డిమాండ్ చేస్తూ నగర పరిధిలోని 44, 45, 46 డివిజన్ల పారిశుధ్య కార్మికులు గాంధీ బొమ్మ సెంటర్లో ధర్నా చేపట్టారు. ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) గౌరవాధ్యక్షులు కత్తి శ్రీనివాసులు మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులందరినీ ఫర్మినెంట్ చేస్తానని ప్రతిపక్షంలో ఉన్న సందర్భంలో జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీని తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. అమలు చేసేంతవరకు తాము పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. నగరపాలక సంస్థలో పనిచేస్తున్న కార్మికులు వివిధ రకాల సమస్యలతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారన్నారు. పిఎఫ్ ఈఎస్ఐ బెనిఫిట్స్ అందడం లేదన్నారు. చట్ట ప్రకారం వర్తించాల్సిన సెలవులు అమలు చేయడం లేదని అన్నారు. అన్ని విభాగాల కార్మికులకు హెల్త్ అలవెన్స్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ వర్కర్ సీనియర్ నగర కార్యదర్శి ఎం అశోక్, శ్రీకాంత్, మేరమ్మ, ఏడుకొండలు, మునిస్వామి ఉన్నారు.

సిఎం నుంచి అవార్డు అందుకుంటున్న వైష్ణవి

విద్యార్థులకు నగదు బహుమతులు ప్రదానం

ప్రజాశక్తి -పొదలకూరు: పదో తరగతి పరీక్ష ఫలితాల్లో పొదలకూరు డిఎన్ఆర్ జెడ్‌పి బాలికల హైస్కూల్లో 583 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయి ర్యాంకు కైవసం చేసుకున్న అచ్చి వైష్ణవిని మంగళవారం విజయవాడలో జరిగిన జగనన్న ఆణిముత్యాలు అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమంలో భాగంగా సిఎం జగన్మోహన్ రెడ్డి నుంచి అవార్డు, ప్రశంసా పత్రం అందుకుంది. ఈ సందర్భంగా తల్లిదండ్రులు, హైస్కూల్ ఉపాధ్యాయులు, తోటి విద్యార్థులు వైష్ణవిను బుధవారం అభినందించారు.

గుడ్లూరు :విద్యార్థుల అభివద్ధి కోసం ఎన్నో పథకాలు ప్రవేశపెట్టిన రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ఏర్పాటు చేసిన జగనన్న ఆణిముత్యాలు కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులకు వారిలో ఎంపిక చేయబడిన ముగ్గరికి మొదటి బహుమతి రూ3000 రెండో బహుమతి రూ 2000, మూడో బహుమతి రూ. 1000 అందజేసినట్లు ఎంఇఒ ప్రసాద్ తెలిపారు . జగనన్న ఆణిముత్యాలు కార్యక్రమాన్ని స్థానిక ఉన్నత పాఠశాలలో ఎంపిపి పులి రమేష్ అధ్యక్షతన నిర్వహించారు. మెరుగైన ఫలితాలు సాధించిన వారిలో ముగ్గురిని ఎంపిక చేసి మొదటి బహుమతి రూ 5000 రెండో బహుమతి రూ4000 మూడవ బహుమతి రూ 3000 వారి బ్యాంకు అకౌంట్లో జమ చేయడం జరుగుతుందని ఎంఇఒ తెలిపారు. ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామ్మోహన్‌రావు అధ్యక్షత వహించి కార్యక్రమాన్ని నిర్వహించారు మరో ఎంఈఓ గోవర్ధన్ ,ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులకు క్విజ్ పోటీలు

ప్రజాశక్తి-వలేటివారిపాలెం : ఆర్‌బిఐ సహకారంతో మండల కేంద్రమైన వలేటివారిపాలెం ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు వారి ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఆర్థిక అక్షరాస్యతపై బుధవారం వివిపాలెం హైస్కూలులో క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి బ్యాంకు మేనేజర్ రాజశేఖర్ అధ్యక్షత వహించి మాట్లాడుతూ ఆర్థిక అక్షరాస్యత విద్యార్థి దశ నుండే అలవరచుకోవాలన్నారు. మండల స్థాయిలో నిర్వహించిన క్విజ్ పోటీల్లో ఎపి మోడల్ స్కూల్, పోకూరు, నలదలపూరు ఉన్నత పాఠశాలల విద్యార్థులు వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయస్థానాలు సాధించారు. వారికి బ్యాంకు మేనేజరుతో పాటు ఎంఇఒ మల్లికార్జున, హెచ్‌ఎం కమలకుమార్ చేతుల మీదుగా సర్టిఫికేట్లు పంపిణీ చేయడంతో పాటు బహుమతులు పంపిణీ చేసి అభినందించారు. బ్యాంకు సిబ్బంది, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గౌరవ వేతనం ఇవ్వాలి

ప్రజాశక్తి -కందుకూరు :హర్ దిల్ మే వైఎస్ఆర్ హమ్ సబ్ జగన్ కే సాత్ కార్యక్రమంలో భాగంగా బుధవారం పట్టణంలోని బూడిద పాలెం చాంద్ జుబేదా మసీదులో హర్ దిల్ మే వైఎస్ఆర్ హం సబ్ జగన్ కె సాత్ కార్యక్రమం నిర్వహించారు. జిల్లా వక్ బోర్డ్ సభ్యులు సంధాని భాష మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ఎంఎల్ఎ మానుగుంట మహీధర్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. ఇమామ్ మౌజర్ల గౌరవ వేతనం, మసీదుల్లో మౌలిక వసతుల కల్పనపై నివేదికను ఇచ్చామన్నారు. ఇప్పటికే మసీదుల్లో ఇమామ్ మౌజన్ల గౌరవ వేతనం ప్రభుత్వం అందిస్తున్నామన్నారు. ఇంకా మరికొన్ని మసీదుల్లో ఇమామ్‌లు, మౌజన్లకు గౌరవ వేతనం ఇవ్వాలని ముస్లిం సోదరులు వినతిపత్రాలు అందజేశారు. వైసిపి పట్టణ అధ్యక్షులు రఫీ ,రహీం, బాబు , హాఫీజ్ కరిముల్లా, మహబూబ్ బాషా ,ఎజాజ్, రహమతుల్లా, షమీం, షకీల్ పాల్గొన్నారు.

భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి-కందుకూరు

భవన నిర్మాణ కార్మికుల సమస్యల పట్ల గత నాలుగేళ్ల నుంచి ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి అల్లాడి గోపాల్ విమర్శించారు. బుధవారం స్థానిక సుందరయ్య భవన్‌లో జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును నిర్వీర్యం చేసిందన్నారు. భవన నిర్మాణ కార్మికులు మరణించినప్పుడు గానీ, ప్రమాదాలు జరిగినప్పుడు గానీ సంక్షేమ బోర్డు నిధుల నుంచి ఇవ్వాల్సిన సహాయం ఇవ్వకపోగా, ముఖ్యమంత్రి తమ స్వలాభం కోసం అనేక ప్రభుత్వ పథకాలకు భవన నిర్మాణ కార్మికుల సొమ్మంతా దారిమళ్లిస్తూ, భవన నిర్మాణ కార్మికులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని విమర్శించారు. జిల్లాలో 600 మందికి పైగా కార్మికుల క్లెయిమ్‌లను పెండింగ్‌లో ఉంచారన్నారు. వెంటనే వాటిని పరిష్కారం చూడాలన్నారు. సమా వేశంలో కందుకూరు, గుడ్లూరు, వలేటివారిపాలెం, ఉలవపాడు మండలాల సిఐటియు నాయకులు ఎస్.ఎ గౌస్.జి వెంకటేశ్వర్లు,జివిబికుమార్, ఎస్. డి.గౌస్ భాషా పాల్గొన్నారు.

మాట్లాడుతున్న భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి అల్లాడి గోపాల్

'యువగళం' పాదయాత్రను జయప్రదం చేయండి : టిడిపి

ప్రజాశక్తి -వెంకటాచలం

సర్వేపల్లి నియోజకవర్గంలో జరిగే యువగళం పాదయాత్రను జయప్రదం చేయాలని టిడిపి నియోజకవర్గ సమన్వయకర్త సోమిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి పిలుపునిచ్చారు. నెల్లూరు రూరల్ పరిధిలోని అల్లిపురంలో సోమిరెడ్డి నివాసంలో బుధవారం వెంకటాచలం మండలానికి సంబంధించి తెలుగు యువత, టిఎన్ఎస్ఎఫ్ నేతలతో నిర్వహించిన సమావేశంలో సర్వేపల్లి నియోజకవర్గ టిడిపి సమన్వయకర్త సోమిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర త్వరలో సర్వేపల్లి నియోజకవర్గంలో ప్రవేశించనున్న నేపథ్యంలో సమావేశం నిర్వహించారు. యువగళం పాదయాత్రను జయప్రదం చేసేందుకు తీసు కోవాల్సిన చర్యలపై చర్చించారు. టిడిపి మండల అధ్యక్షులు గుమ్మడి రాజా యాదవ్, తెలుగు యువత, టిఎన్ఎస్ఎస్ నేతలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సోమిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి

ఎంఇఒకుఅభినందనలు తెలుపుతున్న బిటిఎ నాయకులు

ఎంఇఒ,హెచ్ఎంలకు అభినందనలు

ప్రజాశక్తి-లింగసముద్రం

మండల విద్యాశాఖ అధికారి -2గా బాధ్యతలు చేపట్టిన శివ కుమార్ ను లింగసముద్రం హై స్కూల్ ప్రధానోపాధ్యాయుడిగా బాధ్యతలు చేపట్టిన ఉమ్మడిశెట్టి మాధవరావులను బహుజన టీచర్స్ అసోసియేషన్ (బిటిఎ) లింగసముద్రం మండల శాఖ తరపున కలసి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా మండలంలోని ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించి విద్యాభి వృద్ధికి కషి చేయాలని వారిని కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్ల గుంట మోహన్ రావు, రాష్ట్ర నాయకులు దార్ల కోటేశ్వరరావు, మండల శాఖ అధ్యక్ష కార్యదర్శులు మాధవరావు, వెంకటరావు, మధు పాల్గొన్నారు.

వెంకటాచలం :మండల ఎంఇఒ శ్రీనివాసులురెడ్డిని బుధవారం ఎపిటిఎఫ్ ఆధ్వర్యంలో సన్మానించారు. గత రెండు రోజుల కిందట మొగళ్లూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్ర ధా నో పా ధ్యా య ు లు గా పనిచేసే వెంకటాచలం మండల ఎంఇఒ- 2గా నియమితులైన శ్రీని వాసులురెడ్డిని సుమారు 50 మంది ఉపాధ్యాయులు పాల్గొని సత్కరించారు. ఉపాధ్యాయుల సహకారం తో మండలం లో విద్య అభివద్ధికి తోడ్పడతామని ఎంఇఒ తెలిపారు. రాష్ట్ర కౌన్సిలర్ చేవూరు సుబ్బారావు, మండల అధ్యక్షులు నరసింహాయ్య, ప్రధాన కార్యదర్శి శ్రీనివాసులు రెడ్డి, మాలకొండయ్య, రమణ రాజు, కిరణ్ కుమార్, సుభాన్, ఇందిరా, లక్ష్మి ప్రసూనా, విజయమ్మ, శైలజవాణి పాల్గొన్నారు.

వెంకటాచలంలో..

పలుచోట్ల యోగా దినోత్సవ వేడుకలు

యోగ దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న మేయర్ పి స్రవంతి

ప్రజాశక్తి-నెల్లూరు

ప్రతిరోజూ యోగా సాధన చేయడం ద్వారా శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక వికాసం పెంపొందుతుందని నెల్లూరు నగరపాలక సంస్థ మేయర్ స్రవంతిజయవర్ధన్ పేర్కొన్నారు. 9వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని "ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆయుష్" జిల్లా శాఖ ఆధ్వర్యంలో స్థానిక ఎ.సి.సుబ్బారెడ్డి ఇండోర్ స్టేడియంలో బుధవారం ఉదయం నిర్వహించిన యోగా సాధనా తరగతుల్లో మేయర్ పాల్గొన్నారు. నగరంలోని మెడికవర్ వైద్యశాలలో అంతర్జాతీయ యోగా దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. బుధవారం నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధులుగా యోగా ట్రయినర్ సునోలా, వైద్యశాల డాక్టర్స్, సిబ్బంది పాల్గొన్నారు. యోగా ట్రయినర్ సునోలా, డాక్టర్ గణేష్ నాగిరెడ్డి ఉదయ్ భాస్కర్ మాట్లాడారు. ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్, ఎల్ఐసి, శేషు స్కూలు సంయుక్త ఆధ్వర్యంలో బుజబుజ నెల్లూరు లోని శేషు స్కూల్ ఆవరణమునందు బుధవారం అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా యోగ కార్యక్రమం జరిగింది. ముఖ్యఅతిథిగా జి జి హెచ్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ బి.కష్ణమూర్తి పాల్గొని మాట్లాడారు. పిఎంపి గౌరవ అధ్యక్షులు అనుముల జయప్రకాష్ జిజిహెచ్ మెంబర్ బ్రహ్మారెడ్డి, స్కూల్ కరస్పాండెంట్ ఆదిశేషు, ఎల్ఐసి మేనేజరు మాలకొండయ్య, పాల్గొన్నారు. నెహ్రూ యువకేంద్ర సహకారంతో పినాకిని యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం ఉదయం నెల్లూరు దొడ్ల కౌసల్యమ్మ మహిళా కాలేజ్ నందు అంతర్జాతీయ యోగా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఆకుల మహేంద్రరెడ్డి మాట్లాడారు. కొండాయపాళెం లోని నగర పాలక ప్రాథమిక పాఠశాల లో యోగా దినోత్సవం నిర్వహించారు. ప్రధానోపాధ్యాయుడు యం భాస్కర్ రావు మాట్లాడారు.

ఉలవపాడు :ఉలవపాడులోని 9వ అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు నిర్వహిం చారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి. లక్ష్మీ సుధారాణి అధ్యక్షత వహిం చారు .కళాశాల వైస్.ప్రిన్సిపాల్ ఫిజికల్ డైరెక్టర్ జి. సాయి సురేష్, ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ వై.సుధాకర బాబు, అధ్యాప అధ్యాపకేతర సిబ్బంది ఉన్నారు.

తోటపల్లిగూడూరు : యోగ శారీరక ఆరోగ్యానికి ఉపయుక్తంగా ఉంటుందని హెచ్‌ఎం షేక్. అహ్మద్ బాషా తెలిపారు. మండలంలోని సౌత్ ఆములూరు ప్రాథమికోన్నత పాఠశాలలో బుధవారం 9వ అంతర్జాతీయ యోగా దినోత్సవం జరిగింది. ఈసందర్భంగా అహ్మద్ బాషా, ఉపాధ్యాయులు కె. విద్యులత , బి. కష్ణవేణి మాట్లాడారు. విద్యార్థులు జి.శశాంక్, షేక్.రహీం చక్కటి యోగాసనాలు ప్రదర్శించి అందరినీ ఆకట్టుకున్నారు.

పొదలకూరు :పొదలకూరు పట్టణంలోనిశ్రీ చైతన్య స్కూల్లో బుధవారం ప్రపంచ యోగా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు పాల్గొనియోగాసనాలు వేశారు. ప్రిన్సిపాల్ మహేష్ మాట్లాడారు. శ్రీ చైతన్య స్కూల్ నెల్లూరు ఏజీఎం ఎన్ శ్రీకాంత్, ఆర్ఐ శ్రీనివాస్, వినయ్, వైస్ ప్రిన్సిపాల్ హరీష్, డీన్ శ్రీకాంత్, ప్రైమరీ స్కూల్ ఇంచార్జ్ సుజాత, ప్రీ-ప్రైమరీ స్కూల్ ఇంచార్జ్ రమ్య, ఏఓ కిరణ్ ఉన్నారు.

వలేటివారిపాలెం : యోగా చేయడంతో ఆరోగ్యంగా ఉండవచ్చని మండల విద్యాశాఖా ధికారి ఎ మల్లికార్జున పేర్కొన్నారు. వివిపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని బుధవారం నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్ కమల్‌కుమార్ అధ్యక్షత వహించారు. ఎంఇఒ మాట్లాడారు. వ్యాయామ ఉపాధ్యాయులు కె ఐజాక్, యోగా గురువు జి అనిల్ ఉన్నారు.

కందుకూరు : కందుకూరు ఇంటర్నేషనల్ యోగ డే సందర్భంగా స్థానిక టిఆర్ఆర్ ప్రభుత్వ కళాశాలలో యోగ డే సెలబ్రేషన్స్ లో యోగ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. యోగాను డాక్టర్ దయానంధ్ ద్వారా, సీనియర్ పిరమిడ్ మాస్టర్ చీదెళ్ళ. వేణుగోపాల్ యోగా విశిష్టతను వివరించారు.

అదాని కృష్ణపట్నం పోర్టులో..

ముత్తుకూరు : యోగాతో ఆరోగ్యంతో పాటు శారీరక, మానసికోల్లాసం కలుగుతుందని అదాని కష్ణపట్నం పోర్టు సిఇఒ జి.జె రావు వెల్లడించారు. బుధవారం అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ఆదాని కష్ణపట్నం పోర్టులో యోగా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.పోర్టు ఉద్యోగులు ,కార్మికులు, ఉల్లాసంగా ఉత్సాహంగా యోగ కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన పోర్టు సిఇఒ యోగాతో ఆరోగ్య పరిరక్షణతో పాటు శారీరక, మానసిక ఉల్లాసం కలుగుతుందని తెలిపారు. నేటి దైవందిన జీవన విభాగంలో యోగ ఓ భాగం కావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఒత్తిడి లేని జీవన విధానం గడిపేందుకు యోగ ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. సిఓఓ సంజయ్ కోత, అడ్మిన్ హెడ్ గణేష్ శర్మ , కార్పొరేట్ అఫైర్స్ హెడ్ జి.వేణుగోపాల్, హెచ్ఆర్ డీజీఎం సిహెచ్ శ్రీనివాస్, అడ్మిన్ ఎజిఎం గంగా సతీష్, గుడివాడ శ్రీకాంత్, రాజేష్ రంజన్, రామానంద్ యాదవ్, సెక్యూరిటీ డీజీఎం మనోహర్ బాబు, పి శ్రీనివాసులు, వివిధ విభాగాల హెచ్ఓడిలు, ఉద్యోగులు, కార్మికులు పాల్గొన్నారు.

అదాని కృష్ణపట్నం పోర్టులో యోగాసనాలు వేస్తున్న ఉద్యోగులు

ఎంఇఒకు యుటిఎఫ్ సన్మానం

ప్రజాశక్తి-ఉదయగిరి

ఉదయగిరి మండల విద్యాశాఖ అధికారి-2గా బాధ్యతలు స్వీకరించిన తోట శ్రీనివాసులును యుటిఎఫ్ నాయకులు ఘనంగా సన్మానం చేశారు. అనంతరం ఉదయగిరి మెట్ట ప్రాంతంలో అందించే విద్య పాఠశాలలో ఎదురయ్యే సమస్యలపై సమిష్టిగా విద్యార్థులకు అందవలసిన విద్యపై ప్రభుత్వ పథకాలు అమలుపై సుధీర్ఘంగా చర్చించి ఎంఇఒ పలు అంశాలను యుటిఎఫ్ నాయకులను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిలర్ చంద్రశేఖర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి రామకృష్ణ, అధ్యక్షులు మున్నా, యుటిఎఫ్ నాయకులు సుబ్బారెడ్డి, ఫణి, ఉదయ్, ఎస్.భాస్కర్‌రెడ్డి, హుస్సేన్, తదితర ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

ఎంఇఒకు బిటిఎ సత్కారం

ప్రజాశక్తి-బిట్రగుంట : బోగోలు మండల విద్యాశాఖాధికారిగా బదిలీపై వచ్చిన ఎం.జయమ్మను బుధవారం బోగోలు మండలంలో బహుజన టీచర్స్ అసోసియేషన్ సభ్యులు మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి సత్కరించారు. ఈ సందర్భంగా బహుజన టీచర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఆవుల కిషోర్ కుమార్ మాట్లాడుతూ బోగోలు మండలంలో విద్యాభివృద్ధికి ఉపాధ్యాయుల సంక్షేమానికి మండల విద్యాశాఖ అధికారికి బహుజన టీచర్స్ అసోసియేషన్ తరపున పూర్తి సహకారాలు అందిస్తామన్నారు. ఎంఇఒ మాట్లాడుతూ మండలంలో ఉన్న ఉపాధ్యాయుల సంఘాలను కలుపుకొని ఉపాధ్యాయుల సమస్యలను సానుకూలంగా పరిష్కరిస్తానని విద్యార్థులు చదువులతో అభివృద్ధి వచ్చేలా అందరం కలిసి పని చేసేందుకు సహకరించాలని పేర్కొన్నారు. కార్యకమంలో బహుజన టీచర్ అసోసియేషన్ కార్యదర్శులు కె.ఆనంద్ రావు, చింతా సుదర్శన్, రవికుమార్, కిషోర్, మహిళా కార్యదర్శులు విజయమ్మ, సరళకుమారి, ఎక్సిక్యూటివ్ సభ్యులు నిత్యపూజయ్య, జె.సత్యనారాయణ, శంగర్, క్రిష్ణ, రాజమౌళి, శ్రీనివాసులు జిల్లా కార్యదర్శి కె.క్రిష్ణప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు సన్మానం

ప్రజాశక్తి-ఆత్మకూరుఅర్బన్ : మండలంలోని మహిమలూరులోని మండల పరిషత్ ఆదర్శ ప్రాథమిక పాఠశాల మెయిన్‌లోని ఇటీవల జరిగిన ఉపాధ్యాయ బదిలీలలో ఆ పాఠశాల నుండి బదిలీపై ఇతర పాఠశాలలకు వెళ్లిన ఉపాధ్యాయుల కె.రవీంద్ర కుమార్, ఎస్‌డి ఎండి రఫీ, బి.దయాకర్‌లను ఆ పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ హరి గ్రామ పెద్దలు జితేంద్ర నాగ్‌రెడ్డి, ప్రధానోపాధ్యాయులు ఎస్‌కె ఇస్మాయిల్ ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు, సిహెచ్ రమేష్ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆత్మకూరు మండల విద్యాశాఖ అధికారి-2 చలపతి హాజరై మాట్లాడారు. అలాగే పాఠశాలకు విచ్చేసిన నూతన ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు, రేవతి, రసూల్, సుభహానులకు స్వాగతం పలికారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చంద్రశేఖర్, ఎంపిటిసి పెంచలరావు, నాగేశ్వరరావు, భాస్కర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ప్రశంసాపత్రాలు అందజేత

ప్రజాశక్తి-మర్రిపాడు : మండలంలోని నందవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి పరీక్ష ఫలితాలలో తమ ప్రతిభను కనబరిచి జగనన్న ఆణిముత్యాలుగా ఎంపికైన విద్యార్థులు ఎం.లక్ష్మీ ప్రసన్న, సయ్యద్, మోబిన్, సమీన్‌లకు ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు ప్రశంసా పత్రాలను అందజేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులు అంతర్జాతీయ స్థాయిలో రాణించి భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆయన ఆకాంక్షించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, పాఠశాల కమిటీ చైర్మన్ ఎం.శ్రీనివాస్ రెడ్డి, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు .

సర్టిఫికెట్లు అందజేత

ప్రజాశక్తి-కొడవలూరు : కలెక్టర్ చొరవతో జనన ధ్రువీకరణలు సులభతరమయ్యాయని జెడ్‌పి సీఈఓ బి. చిరంజీవి స్పష్టం చేశారు. మండలంలోని 80 మంది చిన్నారులకు ఐసిడిఎస్ అధికారులు ఆసుపత్రుల ద్వారా మంజూరు చేయించిన జనన ధ్రువీకరణలను స్థానిక మండల పరిషత్ కార్యాలయ ప్రాంగణంలో బుధవారం ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సీఈఓ మాట్లాడుతూ చిన్నారులకు జనన ధ్రువీకరణలు లేకపోవడం వల్ల ఆధార్ పొందలేని పరిస్థితి నెలకొందన్నారు. ఈ సమస్యపై కలెక్టర్ ప్రత్యేక చొరవ కనబరిచి ఐసీడీఎస్. వైద్య. సచివాలయ సిబ్బంది ద్వారా సులువుగా జనన సర్టిఫికెట్లు పొందే వెసులుబాటు కల్పించారన్నారు. రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా జిల్లాలో ఈ వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టి అనేక మంది ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడం అభినందనీయమని కొనియాడారు. కావలి డీఎల్డీఓ కనకదుర్గా భవాని మాట్లాడుతూ జిల్లాలో కలెక్టర్ ప్రయోగాత్మకంగా చేపట్టిన జనన ధ్రువీకరణల ప్రత్యేక డ్రైవ్ సత్ఫలితాలనిస్తూ అనేక మంది సమస్యలను సులువుగా పరిష్కరించడం జరుగుతోందన్నారు. జనన ధ్రువీకరణలు లేని చిన్నారులు తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిల్లల జనన సర్టిఫికెట్లు పొందాలని సూచించారు.కార్యక్రమంలో ఎంపీడీఓ పి.సుబ్రహ్మణ్యం, సిడిపిఒ జి జ్యోతి, అరుణ, సూపర్ వైజర్లు టి.నాగభూషణమ్మ, పి.పద్మావతి, స్వర్ణ, నిర్మల, అంగన్‌వాడీ కార్యకర్తలు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులకు క్విజ్ పోటీలు

ప్రజాశక్తి-అనంతసాగరం : ఆర్థిక సమీకృత అభివృద్ధి, భారతదేశం ఆతిథ్యమిచ్చే జి20 సదస్సుపై టిజిఎన్ విద్యార్థులకు మండల స్థాయి క్విజ్ పోటీలు నిర్వహించారు. మండలంలోని 9 ఉన్నత పాఠశాలల నుండి 8,9,10 తరగతి విద్యార్థులు స్కూల్‌కు ఇరువురు సభ్యుల టీమ్ పాల్గొన్నారు. ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంక్ చిలకలమర్రి మేనేజర్ నోడల్ అధికారిగా వ్యవహరించారు. ఎంఇఒ-1, ఎంఇఒ-2 బాలకృష్ణ రెడ్డి, ప్రభాకర్‌రెడ్డిల ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీలలో విజేతలను నిర్ణయించి ప్రశంసా పత్రాలను అందించారు. మొదటి, ద్వితీయ, తృతీయ స్థానాల విజేతలకు వారి బ్యాంక్ ఖాతాలకు వరుసగా రూ.5వేలు, రూ.4వేలు, రూ.3వేలు త్వరలో జమ చేస్తామన్నారు. కార్యక్రమంలో పలువురు ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కొడవలూరు : ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ ఆధ్వర్యంలో మండల స్థాయిలో నిర్వహించిన క్విజ్ పోటీల్లో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు సత్తా చాటి మూడు బహుమతులను కైవసం చేసుకున్నారు. స్థానిక జెడ్‌పి ఉన్నత పాఠశాలలో బుధవారం నిర్వహించిన ఈ పోటీల్లో మండలంలోని ఆరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు, రెండు ప్రయివేటు రెసిడెన్షియల్ పాఠశాలల నుంచి ఎంపిక చేయబడ్డ విద్యార్థులు పాల్గొన్నారు. ఈ పోటీల్లో మొదటి బహుమతి గండవరం, హైస్కూలుకు చెందిన కే.జస్వంత్, డీ.యోగేష్, రెండవ బహుమతి. యల్లాయపాలెం హైస్కూల్కు చెందిన ఎం.లాస్య మాధురి, ఎస్కే. సాహుల్.. మూడవ బహుమతి రెడ్డిపాలెం హైస్కూల్కు చెందిన టీ.లాస్య, పీ.అమూల్యలు కైవసం చేసుకొన్నారు. విజేతలకు ఎంఈఓ-1 జీ.వసంతకుమారి చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేసి మాట్లాడారు. ఎంఇఒ-2' ఎన్.అంకయ్య, ఏపీజీబీ నార్తురాజుపాలెం బ్రాంచి మేనేజర్ జే.పాల్ రాజ్, సీఆర్పీలు జే.పెంచలరావు, ఎం.దయాకర్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి-బిట్రగుంట : మండల స్థాయి క్విజ్ పోటీలను విశ్వనాథరావుపేట పంచాయితీలో ఉన్న జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత బాలికల పాఠశాలలో బుధవారం రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారు ఆధ్వర్యంలో నిర్వహించారు. క్విజ్ పోటీలలో ప్రథమ బహుమతి విశ్వనాథరావుపేట జిల్లా జడ్పీపి హెచ్ ఎస్ బాలికల చదువుతున్న ఎన్నాబత్తిన భావన, బొడ్డు దీవెనకు రూ.5వేలు, ద్వితీయ బహుమతి పాత బిట్రగుంట ఉన్నత పాఠశాలలను చదువుతున్న ఉప్పాల స్ఫూర్తి, అఖిలగుంట అఖిలేష్ కు రూ.4వేలు , ద్వితీయ బహుమతి జువ్వలదిన్నె గ్రామం ఉన్నత పాఠశాలకు చెందిన బహుమతి కే దేవదానం, కే అలేఖ్య రూ.3వేలను విశ్వనాథరావుపేట సర్పంచ్ గండూరి మంజుల అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడు గంగాధర్, ఠాగూర్, యూనియన్ బ్యాంక్ అకౌంటెంట్ మాలాద్రి, ఎంఈఓ జయమ్మ, ఆధ్యాపకులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నోట్‌పుస్తకాలు పంపిణీ

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాళెం : సహారా ఎడ్యుకేషనల్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ వారి ఆధ్వర్యంలో స్థానిక ఖజానగర్‌లోని ఎంపిపి ఉర్దూ బాలికల పాఠశాలలో ఒకటి నుంచి 5వ తరగతి వరకు చదువుతున్న బాలబాలికలకు 150 మందికి నోట్ బుక్స్, పెన్నులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంఇఒ దిలీప్ కుమార్ మాట్లాడుతూ ఈ సమస్త వారికి సొంత నిధులు అంటూ ఏమీ లేవు దాతల ద్వారా సేకరించి ఎన్నో కష్టాలతో ఈ సేవా కార్యక్రమాలు చేస్తున్నారన్నారు. ప్రతేడాది ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న నిరుపేద పిల్లలకు సొంత నిధులతో చేయడం అనేది చాలాసులభమైన కార్యక్రమమన్నారు. పిల్లల భవిష్యత్తు కోసం తోడ్పడాలన్నారు. కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షుడు షేక్ ఎస్దానిబాషా, పాఠశాల ప్రధానోపాధ్యాయులు మస్తానయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అక్రమాలపై విచారణ సాధ్యమేనా..!

- పంచాయతీ గుంతల్లో భారీ అవినీతి
- నిద్రావస్థలో అధికార గణం

ఆక్రమణలో ఉన్న కొండాయగుంట చేపల గుంత

ప్రజాశక్తి-అల్లూరు

నగర పంచాయతీ చేపల గుంతల అవినీతి, అక్రమాలపై విచారణ సాధ్యమేనా అంటూ నగర పంచాయతీ ప్రజలు ఆసక్తిగా చర్చించుకుంటున్నారు. అధికారుల నిర్లక్ష్యం కారణంగా కోట్ల రూపాయలు సంపదను దోచుకు వెళుతుంటే చోద్యం చూస్తున్నారని ఆగ్రహం వ్యక్తపరుస్తున్నారు. అధికారాన్ని అడ్డం పెట్టుకొని పంచాయతీ గుంతల ఆస్తులకు గండి కొట్టడం దారుణమన్నారు. ఈ మండలంలో ఆ నేతల అక్రమాలకు అడ్డూ అదుపు లేకుండా పోయిందని, ఇకనైనా అధికారులు మొద్దు నిద్ర వీడాలంటున్నారు. పన్నుల విషయంలో తీవ్ర ఒత్తిడి తీసుకొచ్చే అధికారులు భారీ అవినీతిపై నోరు మెదపకపోవడం సబబు కాదన్నారు. భయంతో ఇప్పటికీ ఆ నేతను అధికారులు కాపాడుకుంటూ వస్తున్నారని ఇందులో ఎలాంటి మతలబు దాగి ఉందో తెలియదంటున్నారు. సింగపేట, అల్లూరు, నార్త్ మోపూరు చేపల గుంతల వ్యవహారంలో అధికార పార్టీ నాయకులు తనదైన శైలిలో చక్రం తిప్పి కుచ్చుటోపి పెట్టినట్లు తెలియజేస్తున్నారు. కోట్ల రూపాయల అవినీతి జరుగుతూ ఉంటే తమకేమీ తెలియదని నగర పంచాయతీ అధికార గణం తెలియజేస్తున్నారు. ప్రధానంగా లక్షల వ్యయం వచ్చే కొన్ని చేపల గుంతలకు అధికారుల దర్శకత్వంలో ఎలాంటి వేలం పాటలు నిర్వహించకుండా అధికార పార్టీ నేతలకు కట్టబెట్టారు. ప్రధానంగా కొండాయగుంట దాని విస్తీర్ణం చాలా పెద్దది. ఇందులో ప్రతి ఏడాది 50 లక్షలకు పైగా మత్స్య సంపదను తరలిస్తూ ఉంటారు. వైసిపి పార్టీలో కాలచక్రం తిప్పిన ఒక నేత ఆ చేపల గుంతను స్వాధీనం చేసుకొని అంతా చక్కదిద్దుకుంటూ లక్షల సంపదను తన జేబులు వేసుకుంటున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. అప్పటి పంచాయతీ, ప్రస్తుత నగర పంచాయతీ అధికారులు తమకేమీ తెలియదంటూ సమాధానమిస్తూ తప్పించుకు తిరగడం సరికాదన్నారు. ఆ నేతకు ఇంతవరకు ఎందుకు ప్రశ్నించలేదని దర్జాగా సంపదను దాటవేస్తూ ఉంటే కేసులు నమోదు చేసే సత్తా అధికారులకు లేదని బహిరంగ వ్యాఖ్యలు చేస్తున్నారు. నగర పంచాయతీ ఆస్తులకు రక్షణ కల్పించాల్సిన అధికారులే ఇలా వ్యవహరించడం మంచి పద్ధతి కాదన్నారు. అలాగే మండలంలోని నార్త్ మోపూరులో 4 చేపల గుంతలకు వేలం నిర్వహించకుండా వాటిని కొంతమంది వైసిపి నాయకులకు కట్టబెట్టారు. ప్రధానంగా అల్లూరు మండలంలో ప్రత్యక్షంగా నిర్వహించిన వేలంలో 3 సంవత్సరాల లీజు పేరిట అనేక గుంతలను పాడుకొని ఇప్పటికీ లీజు చెల్లించలేదని పూర్తి సమాచారం. గంగమ్మ గుంట రూ.65 వేలు, సాయిగుంట రూ.67 వేలు, ఎర్రపుగుంట రూ.లక్షా 32వేలు, పేరాయిగుంట రూ.92వేలు, కల్లగుంట రూ.73వేలు, కట్ట కింద పతులు రూ.26వేలు, కొత్తగుంట రూ.8,500 అలాగే చాకిరేగుంట అనేక గుంతలకు సంబంధించి బకాయిలు చెల్లించకపోయిన వారిపై ఎలాంటి చర్యలు లేవని అంటున్నారు. 2 మాసాల్లో వచ్చే ఆఘస్టు నాటికి లీజు 3యేళ్ళ పూర్తి చేసుకుంటున్న నేపథ్యంలో అధికారులు ఇప్పటికీ వారిపై ఎలాంటి ఒత్తిడి తీసుకురాక పోవడం గమనార్హం.

సంబంధిత విషయంపై నగర పంచాయతీ కమిషనర్ ఫణి కుమార్‌ను వివరణ కోరగా..

కొండాయగుంట వ్యవహారం ఇప్పటి వరకు తనకు తెలియదని ఆ చేపల గుంతను తగు పరిశీలిస్తానని ఆయన అన్నారు. కొందరు వ్యక్తులు 3ఏళ్ల పాటు చేపల గుంతలు లీజుకు పాడుకొని నగదు చెల్లించక పోవడంపై అధికారకంగా ఇప్పటికే రెండు దఫాలుగా నోటీసులు జారీ చేశామన్నారు. త్వరలో వేలం నిర్వహిస్తున్నందున ఖచ్చితంగా వారి దగ్గర నగదు వసూలు చేస్తామని హామీనిచ్చారు.

ఈ సందర్భంగా కావలి జగన్మోహన్‌రావు మాట్లాడుతూ కొండాయగుంట అవినీతిపై పూర్తి స్థాయిలో విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. అధికార పార్టీ నాయకుల వల్ల పంచాయతీ చేపల గుంతలకు కోట్లల్లో నష్టం వాటిల్లుతుందని

తెలియజేశారు. జరుగుతున్న భారీ అవినీతిపై సుమోటోగా కేసులు నమోదు చేసి పంచాయతీ ఆస్తులకు రక్షణ కల్పించాలన్నారు. ఇప్పటికే నగర పంచాయతీలో ప్రజలు అష్ట కష్టాలు పడుతున్నారని ప్రభుత్వ సొమ్మును దుర్వినియోగం చేస్తున్న వారిపై నగర పంచాయతీ కమిషనర్ వెంటనే చర్యలు చేపట్టాలన్నారు. అంతేకాకుండా ఈ సమస్యను ఉన్నతాధికారుల దష్టికి తీసుకువెళ్లి క్రిమినల్ కేసులు నమోదు చేయాలని కోరారు. లేనిపక్షంలో అధికారులు తగిన మూల్యం చెల్లించుకోక తప్పదన్నారు.

ఈ సందర్భంగా అరగల రమణయ్య మాట్లాడుతూ వైసిపి అధికారంలోకి వచ్చిన నాటి నుండి నగర పంచాయతీ లో చెరువులు, చేపల గుంతలు పూర్తిగా కబ్జాకు గురయ్యాయని తెలియజేశారు. లీజు పేరిట గుంతలను తన

ఆధీనంలో ఉంచుకొని నగర పంచాయతీకి తీవ్రస్థాయిలో నష్టం కలిగించడం సబబు కాదన్నారు. స్వయానా అధికారులే అధికార పార్టీ నాయకులకు వంత పాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. 3ఏళ్ళ లీజు పూర్తవుతున్నా నగదు చెల్లించకపోవడం ఏమిటని ప్రశ్నించారు. అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించారు. ఇలాంటి దోపిడీ పరిపాలన తానెప్పుడూ చూడలేదని వ్యాఖ్యానించారు. సమస్యను త్వరలో ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని తెలియజేశారు.

మేకపాటి హాజరుపై హర్షం

ప్రజాశక్తి-ఉదయగిరి

సమన్వయకర్తల రాష్ట్ర సమావేశానికి మేకపాటి రాజగోపాల్ రెడ్డి హాజరుపై జిల్లా కోఆప్షన్ సభ్యులు గాజుల తాజుద్దీన్, కల్లూరు వెంకటేశ్వర రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. బుధవారం తాడేపల్లిలోని ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయంలో జరిగిన రాష్ట్రం లోని నియోజకవర్గ సమన్వయకర్తలు, ఎంఎల్‌ఎలు, ఎంఎల్‌సిలు, పార్లమెంటు సభ్యులతో సమీక్ష సమావేశంలో ఉదయగిరి నియోజకవర్గ సమన్వయకర్త హోదాలో మాజీ ఎంపి మేకపాటి రాజమోహన్ రెడ్డి సోదరుడు మేకపాటి రాజగోపాల్ రెడ్డి పాల్గొనడం సంతోషకర మన్నారు. రానున్న ఎన్నికల్లో ఉదయగిరి నియోజక వర్గం ఎంఎల్‌ఎగా రాజగోపాల్‌రెడ్డి గెలవడం తథ్యమన్నారు.

గిరిజన బాలికపై అత్యాచారయత్నం

ప్రజాశక్తి-అల్లూరు

మండలంలోని నార్త్ మోపూరు మట్టం సమీపంలోని రొయ్యల గుంతల వద్ద 13 ఏళ్ల గిరిజన బాలికపై అదే గ్రామానికి చెందిన ప్రసాద్ అనే వ్యక్తి అత్యాచారయత్నం చేసిన సంఘటన బుధవారం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఈ సందర్భంగా బాధితురాలి తండ్రి కత్తి వెంకట రమణయ్య మాట్లాడుతూ రొయ్యల గుంతల వద్ద కాపలా దారులుగా ఉంటున్న క్రమంలో తాము ఇంట్లో లేని సమయంలో ఆదివారం తన బిడ్డపై అఘాయిత్యానికి పాల్పడ్డాడని తెలియజేశాడు. బాధితురాలు మాట్లాడుతూ పలుమార్లు తనపై అత్యాచారయత్నానికి పాల్పడగా భయంతో పారిపోయానని తెలిపింది. సంబంధిత విషయంపై ఎస్‌ఐ శ్రీనివాసులు రెడ్డిని వివరణ కోరగా తమకు ఎలాంటి ఫిర్యాదు అందలేదని తెలిపారు.

సంజీవని ఆరోగ్య రథం సేవలు అభినందనీయం

ప్రజాశక్తి-జలదంకి

మండలంలోని గోపన్నపాలెంలో బుధవారం సంజీవని ఆరోగ్య రథం ఉచిత వైద్య సేవలు చేపట్టారు. స్థానిక రామాలయం సెంటర్లో తమ్మినేని మహేష్ పర్యవేక్షణలో వైద్య శిబిరం నిర్వహించారు. ఆయన ముందస్తుగానే రోగులకు సమాచారం ఇచ్చి భారీ జన సమీకరణ చేపట్టారు. గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతున్న వారందరికీ వైద్య శిబిరం ద్వారా మెరుగైన వైద్యం అందజేశారు. అక్కడ రోగులకు, వైద్య సిబ్బందికి అవసరమైన నీరు, నీడ కల్పించారు. ఆయన పరిచర్యలకు, వైద్య శిబిరం పనితీరుకు గ్రామస్తులు సంతోషం వెలిబుచ్చారు. 162 మంది రోగులకు వివిధ ఆరోగ్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. మండలంలో ఇది 5వ క్యాంపుగా జరిగినది. ఉదయగిరి నియోజకవర్గ పరిధిలో సంజీవిని ఆరోగ్య రథం 32వ క్యాంపుకు భారీగా విశేష స్పందన లభించింది. ప్రతి గ్రామంలో కూడా ఉచిత వైద్య శిబిరం నిర్వహించాలని ప్రజలు కోరుకుంటున్నారు. ఈ మేరకు ఆయా గ్రామాల నాయకులతో చర్యలు జరుపుతున్నారు. కార్యక్రమంలో తలపనేని మధుసూదన్ రావు, గంట అశోక్, ముచాలా మధుసూదన్ రెడ్డి, కొల్ల రాధా కృష్ణ, వేలమూరి మహేశ్వరరెడ్డి, గుణపాటి వెంకట రమణారెడ్డి, రామినేని శేషయ్య, అంబటి హరిప్రసాద్, కాసు చెంచునాయుడు, మువ్వ శ్రీహరి, పరిమి శ్రీహరినాయుడు, మద్దూరి శ్రీనివాసులరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక అక్షరాస్యతపై రాతపరీక్ష

ప్రజాశక్తి-సంగం

సంగం జెడ్‌పి హైస్కూల్లో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో బ్యాంకు మేనేజర్ మధుసూదన్ బుధవారం ఆర్థిక అక్షరాస్యతపై విద్యార్థులకు రాత పరీక్ష నిర్వహించారు. మండల స్థాయిలో నిర్వహించిన ఈ పరీక్షల్లో ఎంపికైన విద్యార్థులకు నగదు బహుమతులు అందజేస్తామని తెలిపారు. అనంతరం మండల స్థాయిలో ఎంపికైన వారిని జిల్లా స్థాయికి పంపుతామన్నారు. ఆర్‌బిఐ వారి ఆదేశాల మేరకు ఈ పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. కార్యక్రమంలో బ్యాంక్ సిబ్బంది, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కుంగిన కల్వర్టు

ప్రజాశక్తి-సంగం : సంగం- పల్లిపాలెం రహదారి మార్గంలో పంట కాలువపై ఉన్న కల్వర్టు ప్రమాదవశాత్తు కుంగింది. కల్వర్టు ఒక వైపు పూర్తిగా కుంగి దెబ్బతింది. దీంతో వాహనాల రాకపోకలు ప్రమాదకరంగా జరుగుతున్నాయి. ఆటోలు, బైక్‌లు ప్రమాదకరంగా రాకపోకలు సాగిస్తున్నాయి. పెద్ద వాహనాలు వెళ్లే పరిస్థితి లేక పోవడంతో వెనుదిరుగుతున్నాయి. కల్వర్టు వద్ద ఇరిగేషన్ అధికారులు వెంటనే హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని వాహనదారులు కోరుతున్నారు.

బస్టాండ్ ప్రారంభోత్సవ ఏర్పాట్లు పరిశీలన

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ఆత్మకూరు మున్సిపల్ పరిధిలో ఎంఎల్‌ఎ మేకపాటి విక్రమ్ రెడ్డి ఎంజిఆర్ ఫౌండేషన్ ద్వారా సుమారు రూ.4.50 కోట్లతో నిర్మించిన మున్సిపల్ బస్టాండ్ 23న ప్రారంభోత్సవం జరగనున్న నేపథ్యంలో బుధవారం ఆత్మకూరు పట్టణ వైసిపి నాయకులు ఏర్పాట్లు పరిశీలించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి రాష్ట్ర, జిల్లా నలు మూలల నుండి ప్రజాప్రతినిధులు, నాయకులు హాజరవుతున్నారని, ఈ ప్రారంభోత్సవానికి హాజర య్యే ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూసుకునేందుకు ఏర్పాట్లు పరిశీలిస్తున్నట్లు వివరించారు. 23వ తేదీ ప్రారంభోత్సవం జరగనున్న బస్టాండ్‌లో 8 బస్ బేలు, 31 రూంలతో అందరికీ ఉపయోగకరంగా ఉంటుందని వివరించారు. మాజీమంత్రి మేకపాటి గౌతమ్ రెడ్డి పేరున ప్రారంభోత్సవం జరగనున్న ఈ మున్సిపల్ బస్టాండ్ ప్రారంభోత్సవానికి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు, ప్రజాప్రతినిధులు అందరూ తప్పక హాజరుకావాలని కోరారు. కార్యక్రమంలో వైసిపి పట్టణ అధ్యక్షులు అల్లారెడ్డి ఆనందరెడ్డి, జెసిఎస్ కన్వీనర్ డాక్టర్ చిల్లారు ఆదిశేషయ్య, మున్సిపల్ వైస్ చైర్మన్ డాక్టర్ శ్రావణ్ కుమార్, నోటి వినయ్‌కుమార్‌రెడ్డి, జిల్లా ఎస్‌సిసెల్ అధ్యక్షుడు కొండ వెంకటేశ్వర్లు, కౌన్సిలర్ శివ కోటారెడ్డి, సయ్యద్ జమీర్, ముజ్జు, తోడేటి మణి తదితరులున్నారు.

మరమ్మతులకు నోచని రామతీర్థం రోడ్డు

ప్రజాశక్తి-విడవలూరు

మండల పరిధిలోని రామతీర్థం గ్రామంలో వెలసి ఉన్న శ్రీ కామాక్షి సమేతా రామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా జరుగుతున్న వేళాదిగా జనసమూహం వస్తున్నా దేవాలయానికి ఆనుకుని ఉన్న రోడ్లు మరమ్మతులకు నోచుకోక చిన్నపాటి వర్షానికి చెరువులను తలపిస్తూ ఉన్నాయి. సంబంధిత అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తుండడంతో భక్తులు గ్రామస్తులు రోడ్లపై నరకయాతన అనుభవిస్తున్నారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా రోడ్డు ఇరువైపులా ఆట వస్తువులు అంగళ్ల ఏర్పాటు

రోడ్డు నిర్మాణం లేని రోడ్డు

చేసుకొని చెరువులను తలపిస్తున్న రోడ్లు ద్వారా అనేక ఇబ్బందులు పడుతున్నారు. సంబంధిత అధికారులు ఇకనైనా స్పందించి మరమ్మతులు చేయవలసిందిగా గ్రామస్తులు కోరుకుంటున్నారు.

పంచాయతీ కార్యదర్శికి సన్మానం

ప్రజాశక్తి-అల్లూరు

మండలంలోని సింగపేట గ్రామంలో పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న రామారావు బదిలీపై ప్రకాశం జిల్లాకి వెళుతున్న క్రమంలో బుధవారం వైసిపి మండల కన్వీనర్ దండా కృష్ణారెడ్డి, ఎంపిడిఒ శ్రీదేవి, ఎంపిపి దర్శిగుంట శశిరేఖ, ఇఒపిఆర్‌డి పెంచల వీరేంద్ర, నగర పంచాయతీ కమిషనర్ ఫణికుమార్, అల్లూరు పంచాయతీ కార్యదర్శి వరప్రసాద్

కార్యదర్శికి సన్మానం చేస్తున్న సిబ్బంది

తదితరులు ఆయనను ఘనంగా సన్మానించి ప్రశంసించారు. సమస్యలపై వచ్చే ప్రతి ఒక్కరికీ ఎన్నో సేవలు అందించారని కొనియాడారు.

కక్షలు, కార్పణ్యాలకు పునాది వేసిన జగన్

- బిజెపి రాష్ట్ర అధ్యక్షులు సోము వీర్రాజు

ప్రజాశక్తి-కావలి

ఆంధ్రప్రదేశ్‌లో కక్షలు, కార్పణ్యాలకు ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి పునాది వేశారని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు సోము వీర్రాజు పేర్కొన్నారు. బుధవారం కావలిలో జరిగిన " మహా జన సంపర్క్" బహిరంగ సభలో అయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కావలిలో దగ్గుమాటి వెంకట కష్ణా రెడ్డి అనే వైసీపీ వ్యక్తి, ఇటీవల టీడీపీ మహానాడు జరిగితే చంద్రబాబునాయుడుకు కోటి రూపాయలు విరాళం ఇచ్చాడు.దీంతో ఆగ్రహించిన జగన్, సదరు వెంకట కష్ణారెడ్డి కి చెందిన క్వారీపై రైడ్ చేయించి రూ.142కోట్లు జరిమానా వేయించాడని తెలిపారు. వెంకట కష్ణారెడ్డి వారి తాతల కాలం నాటి నుంచి అన్నవరం క్వారీ నిర్వహిస్తున్నారన్నారు. అయనపై కక్ష్య కొద్దీ జరిమానా వేయించాడన్నారు. అదే జగన్ తాత కాలం నాటి నుంచి ముగ్గు రాళ్ల గనులు తవ్వుతున్నాడని, ఇప్పుడు వాళ్ళ క్వారీకి కూడా జరిమానా వేసుకుంటాడా అని ప్రశ్నించారు. కావలిలో వైసీపీ ఎంఎల్‌ఎ రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి భూముల దుర్వినియోగం, ఇసుక, గ్రావెల్ కుంభకోణాలు చేస్తూ, అవినీతికి పరాకాష్టగా మారాడని విమర్శించారు. బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి దుష్యంత్ రావు గౌతమ్ పాల్గొన్న ఈ ప్రచార సభలో ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు జి.భరత్ కుమార్ అధ్యక్షత వహిం చారు. రాష్ట్ర నాయకులు కందుకూరు వెంకట సత్య నారాయణ, సురేష్ రెడ్డి, సురేంద్ర రెడ్డి, బిజెపి నాయకులు వాకాటి నారాయణ రెడ్డి, అంచిపాక కమల, తదితర నాయకులు పాల్గొన్నారు.

పలుచోట్ల ప్రపంచ యోగా దినోత్సవ వేడుకలు

ప్రజాశక్తి-ఉదయగిరి : మేకపాటి గౌతమ్‌రెడ్డి వ్యవసాయ శాఖ కళాశాల ఫడ్స్ స్వచ్ఛంద సేవాసంస్థ ఆంధ్రప్రదేశ్ వలంటరీ హెల్త్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా యోగా దినోత్సవంను నిర్వహించారు. బుధవారం ఎంజిబి అగ్రికల్చర్ కళాశాల, కొండాయపాలెం సచివాలయంలో సర్పంచ్ లక్ష్మీ శ్రీరాములు ఆధ్వర్యంలో ద్వారా యోగా కార్యక్రమం నిర్వహించి ప్రతిరోజు యోగ తప్పనిసరని ఎడి యోగా గురువు తెలుపుతూ ఆరోగ్యకరమైన శరీరం, మనస్సు ఆత్మ కోసం యోగా చేయాలని ప్రాముఖ్యతను వివరించారు. అలాగే ఫడ్స్ డైరెక్టర్ మాట్లాడుతూ యోగా దినోత్సవం ప్రపంచమంతా జరుపుకోవడం చాలా శుభదినమని ప్రతిఒక్కరూ యోగా నేర్చుకోవాలన్నారు. అనంతరం వెంకటరావుపల్లి ఎంపియుపి స్కూల్ పిల్లలతో యోగాసనాలు చేయించారు. కార్యక్రమంలో బి.రంగ నాయకులు యోగా గురువు డాక్టర్ జి.కరుణ సాగర్, అసోసియేట్ డీన్ డాక్టర్ టి గోపికృష్ణ, ఇన్‌ఛార్జి అధికారి విద్యార్థి కార్యకలాపాలు డాక్టర్ ఎం.కిషన్ తేజ్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ అధికారి 173 మంది విద్యార్థులు ఫ్యాకల్టీ నాన్ టీచింగ్ స్టాఫ్, హెల్త్ అసిస్టెంట్ కుమార్ రవికుమార్, ఎఎన్ఎం సుప్రజ, విఆర్ఒ వెంకట్, సెక్రెటరీ నాగూర్‌బీ, హెల్త్ అసిస్టెంట్, సూపర్‌వైజర్, అసిస్టెంట్ బలరాం, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : యోగాతో సంపూర్ణ ఆరోగ్యాన్ని పొందవచ్చని బ్రహ్మకుమారి సుమతి తెలిపారు. బుధవారం అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ఆత్మకూరు పట్టణంలోని ప్రగతి, మేధా, గాయత్రి ఇంగ్లీష్ మీడియం పాఠశాలల్లో యోగా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు యోగా వల్ల ప్రయోజనాలను వివరించారు. ఆహారం ఎంత ముఖ్యమో యోగా అంతే ముఖ్యమని ఆహారం న్యూట్రీషియన్ ఇస్తే యోగా ఆనందాన్నిస్తుందని వివరించారు. యోగా జీవితంలో ఒక భాగం కావాలని, ప్రతి ఒక్కరూ యోగ అలవాటు చేసుకుంటే మనలో ఉండే వ్యాధులను దూరమవుతాయన్నారు. ముఖ్యంగా ధ్యానం వల్ల విద్యార్థులకు ఆసక్తి పెరిగి పరీక్షలు అంటే ఆందోళన తగ్గి పరీక్షలు చక్కగా ఆన్సర్ చేయగల సామర్థ్యం పెరుగుతుందని తెలిపారు. ధ్యానం ద్వారా సంపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుందన్నారు. కార్యక్రమంలో సుకన్య, పరిటాల వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కావలి : అన్ని రకాల శారీరిక మానసిక ఒత్తిడిలను జయించాలంటే ప్రతిరోజూ యోగా చేయాలని

కావలిలో...

కావలి మున్సిపల్ కమిషనర్ కిరణ్ పేర్కొన్నారు. బుధవారం అంతర్జాతీయ యోగాదినం సందర్భంగా జవహర్ భారతి డిగ్రీ కళాశాల ప్రాంగణంలోని డాక్టర్ దొడ్ల రామచంద్రారెడ్డి ఇండోర్ స్టేడియంలో సామూహిక యోగా ప్రదర్శన నిర్వహించారు. కావలి పట్టణంలోని పలు యోగా ధ్యాన శిక్షణ కేంద్రాలకు చెందిన యోగా సాధకులు, పలు విద్యా సంస్థలకు చెందిన ఎన్‌సిసి, ఎన్ఎస్ఎస్ వలంటీర్లు ఈ ప్రదర్శనలో పాల్గొన్నారు. కావలి రోటరీ క్లబ్, రెడ్‌క్రాస్‌ల సంయుక్త నిర్వహణలో జరిగిన కార్యక్రమంలో రెడ్‌క్రాస్ నిత్య యోగా సాధనా కేంద్రంకు చెందిన జనార్ధన్ గురూజీ, సత్యాన్వేషణ యోగ కేంద్రం నిర్వాహకులు సావిత్రి గురూజీలు ఈ సంవత్సరానికి అంతర్జాతీయంగా నిర్ధేశించిన యోగాధ్యానం అందరితో చేయించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మున్సిపల్ కమిషనర్ కిరణ్ మాట్లాడుతూ నేటి ఆధునిక సమాజంలో యోగా ప్రాధాన్యత పెరిగిందన్నారు. మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కనమర్లపూడి వెంకట నారాయణ, యోగ శిక్షకులు రాజగోపాల్ గురూజీ, వెంకటరెడ్డి గురూజీ, డాక్టర్ ఆనంద్ తదితరులు జ్యోతిప్రజ్వలన చేశారు. యోగా ప్రదర్శనల అనంతరం కావలి పట్టణంలో యోగ కేంద్రాలు నిర్వహిస్తున్న ఇందిరనాయుడు, రమేష్, శ్రీహరి, శ్రీనివాస్, స్వర్ణలత, రాజేంద్ర, డాక్టర్ మాధవిలత, భాస్కర్ రెడ్డి మాస్టర్‌లను జ్ఞాపికలతో సత్కరించారు. రెడ్‌క్రాస్, రోటరీ యోగా ప్రమోటర్లు నల్లూరి రవికుమార్, హరినారప రెడ్డి, రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ జయచంద్ర నాయుడు, రెడ్‌క్రాస్ చైర్మన్ దివి రవిప్రకాష్, జెబి కళాశాల డైరెక్టర్ మాల్యాద్రి పాల్గొన్నారు.

ప్రజాశక్తి-అల్లూరు : మండల కేంద్రం స్థానిక ఎంపిడిఒ కార్యాలయం వద్ద బుధవారం ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం అని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిపి దర్శకుంట శశిరేఖ మాట్లాడుతూ యోగా ద్వారా ఎన్నో ఉపయోగాలు ఉన్నాయని వివరించారు. ప్రతిఒక్కరూ క్రమం తప్పకుండా యోగా సాధన చేసినట్లయితే సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉంటారన్నారు. అనంతరం ఎనిమిది మంది వలంటీర్లకు నియమాక పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో ఎంపిడిఒ శ్రీదేవి, తోటి సిబ్బందితో అనేక యోగా ఆసనాలను వేయించి యోగా విశిష్టత గురించి వివరించారు. ఈవోపీఆర్డి పెంచల వీరేంద్ర, వైసిపి సీనియర్ నాయకులు నీలం సాయికుమార్ తదితరులు ఉన్నారు.

ప్రజాశక్తి-బిట్రగుంట : బోగోలు మండలం కడనూతల గ్రామంలోని రామిరెడ్డి సుబ్బరామిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో అంతర్జాతీయ యోగా డే కార్యక్రమాన్ని ప్రిన్సిపాల్ డాక్టర్ పివిఎన్ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ డాక్టర్ కే రాజారెడ్డి మాట్లాడుతూ యోగా చేయడం వల్ల జ్ఞాపకశక్తి పెరుగుతుందని, శరీర దృఢత్వం, ప్రశాంతత, ఆహ్లాదకరంగా ఉంటుందన్నారు. ప్రతి విద్యార్థిని, విద్యార్థులు క్రమం తప్పకుండా రోజుల్లో కనీసం 30 నిమిషాలు యోగా చేసినందువల్ల ఎన్నో ప్రయోజనాలు కలుగుతాయని తెలియజేశారు. కార్యక్రమంలో కళాశాల ఎఒ ఆర్‌ఒ రమణారెడ్డి, అన్ని విభాగాలు అధిపతులు, ఎన్ఎస్ఎస్ సమన్వయకర్తలు ఏ కిరణ్ కుమార్, వై.కిరణ్ కుమార్, ఎన్ఎస్ఎస్ విద్యార్థులు, రోట్రాక్ట్ విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కొడవలూరు : ఆరోగ్యకర జీవనానికి యోగా ఎంతో అవసరమని గండవరం జెడ్‌పి ఉన్నత పాఠశాల హెచ్‌ఎం జీ.శ్రీనివాసరావు తెలిపారు. అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆ పాఠశాలలో స్థానిక ఆయుర్వేద వైద్యశాల ఆధ్వర్యంలో బుధవారం యోగా శిక్షణ, అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్న వయస్సు నుంచే యోగ సాధన అవసరమని చెప్పారు. ఆయుర్వేద వైద్యశాల వైద్యాధికారిని ఎన్.గీత మాట్లాడుతూ ప్రాచీన కాలం నుంచి భారత దేశంలో ఆయుర్వేదం, యోగాలకు ఉన్న ప్రాముఖ్యతను వివరించారు. అనంతరం విద్యార్థులకు యోగాపై శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో యోగా శిక్షకులు జ్యోతి రాజేంద్రకుమార్. హిమబిందు పాల్గొన్నారు.

నార్తురాజుపాలెంలో.. యోగా, ధ్యానం, ప్రాణాయామంల వల్ల వ్యాధి నిరోధక శక్తి పెంపొందడంతోపాటు మానసిక ఒత్తిడి తగ్గుతుందని నార్తురాజుపాలెం వెంకటేశ్వర ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ పీ.కుమార్ బాబు సూచించారు. కార్యక్రమంలో యోగా శిక్షకుడు సురేష్ వైస్ ప్రిన్సిపల్ వి అనిల్ కుమార్ అధ్యాపక బృందం పాల్గొన్నారు.

నేడు పేరంటాలమ్మ పొంగళ్లు

ప్రజాశక్తి-ఉదయగిరి

22వ తేదీ గురువారం జరిగే పేరంటాలమ్మ నెల పొంగళ్లకు మండల పంచాయతీ ప్రజలు పాల్గొనాలని పేరంటాలమ్మ సేవా ట్రస్ట్ శాశ్వత అన్నదాన కమిటీ సభ్యులు పేర్కొన్నారు. బుధవారం కమిటీ సభ్యులు మాట్లాడుతూ గన్నేపల్లి పంచాయతీలో గురువారం జరిగే పొంగళ్లకు వచ్చే భక్తులకు పేరంటాలమ్మ నగర్ సేవా ట్రస్ట్ శాశ్వత అన్నదాన కమిటీ సభ్యులు మహా ప్రసాదం ఏర్పాటు చేస్తున్నారని. భక్తులకు ఈ మహా ప్రసాదం అందుకొనుటకు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారి మొక్కులను పొంగళ్లు తీర్చుకొని అమ్మవారికి చేపట్టే ప్రత్యేక పూజలు పాల్గొని సమర్పించు ప్రసాదం అందుకొని అమ్మవారి ఆశీర్వాదాలు పొందాలన్నారు.

'సంయుక్త' ఆధ్వర్యంలో అన్నదానం

ప్రజాశక్తి-కావలి

కావలి పట్టణం వెంగళరావు నివాసులు విశ్రాంత లెక్చరర్ సంయుక్త సేవాసంస్థ గౌరవ సభ్యులైన ఎమ్‌విఎన్ ప్రసాద్ రావు, వారి కుమారుడైన మతుకుమల్లి. విఎస్ఎల్ అనీల్ కుమార్, జన్మదినం సందర్భంగా పట్టణంలోని సంయుక్త సేవాసంస్థ కార్యాలయంలో సంస్థ సంరక్షణలో ఉన్న పిల్లలకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర, నేటి దాత ఎమ్‌విఎన్ ప్రసాద్ రావు, వివిధ స్వచ్ఛంద సంస్థల గౌరవ అధ్యక్షులు షేక్ ఖాదర్‌బాషా, సంస్థ సభ్యులు విశ్రాంత ప్రధానోపాధ్యాయులు ఎమ్.అజిత్ బాబు, ప్రధానోపాధ్యాయులు నేలటూరి.శివప్రసాద్ రెడ్డి పాల్గొన్నారు.